# 14. రింగు రింగు బిళ్ల

## పాఠం



రింగు రింగు బిళ్ళ – రూపాయి దండ

దండ కాదురా – తామర మొగ్గ

మొగ్గ కాదురా – మోదుగ నీడ

నీడ కాదురా – నిమ్మలబావి

బావి కాదురా – బచ్చలి కూర

కూర కాదురా – కుమ్మరిమెట్టు

మెట్టు కాదురా – మేదర సిబ్బి

సిబ్బి కాదురా – చీపురుకట్ట

కట్ట కాదురా – కావడిబద్ద

బద్ద కాదురా – బారెడు మీసం

మీసం కాదురా – మిరియాల పొడుం

పొడుం కాదురా – పోకిరిబావ

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలో గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) పాఠంలోని బొమ్మను చూసి ఎవరెవరు ఏమి చేస్తున్నారో చెప్పండి.

(ఇ) బచ్చలి ఒక ఆకుకూర! మీకు తెలిసిన మరికొన్ని ఆకుకూరల పేర్లు చెప్పండి.

(ఈ) గేయాన్ని పొడిగించండి.

పొడుం కాదురా – పోకిరి బావ,

బావకాదురా.....................

.......................................



## చదవండి

(అ) పాఠంలో **'కాదురా'** అనే పదంతో వచ్చే వాక్యాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

(ఆ) పాఠంలోని ఒత్తుపదాలు చదవండి.

(ఇ) అంత్యాక్షరి – కింది పదాలు చదవండి. పదంలోని చివరి అక్షరంతో మొదలయ్యే పదాలను కోతితోకతో కలపండి.




జమున గద దవడ

నగ మడత దమడమ

సున్నము ముక్కెర తలుపు పులుసు

(ఈ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబు చెప్పండి.

మేరీ అల్లరి పిల్ల. ఒక రోజున కొబ్బరాకులు కోసింది. కొబ్బరిపుల్లలు తీసింది. ధనుస్సు తయారుచేసింది. కొబ్బరిపుల్ల బాణం వేసింది. అది పిల్లిపిల్ల కాలికి తగిలింది. పిల్లిపిల్ల గిర్రున తిరిగి పడిపోయింది. మేరీ బాధపడింది. పిల్లిపిల్లను మెల్లగా పట్టుకొంది. ఒళ్లోకి తీసుకుంది. కాలికి కట్టు కట్టింది. పాలబువ్వ పెట్టింది. పిల్లిపిల్ల ఆనందంగా పాలబువ్వ తింది. గంతులు వేసింది.



1. మేరీ ధనుస్సు దేనితో తయారు చేసింది?

   ..........................................................................................

2. పిల్లి ఎందుకు పడిపోయింది?

   ..........................................................................................

3. మేరీ ఎందుకు బాధ పడింది?

   ..........................................................................................

©SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఉ) కింది సామెతలను ధారాళంగా చదవండి. అందులోని ఒత్తుపదాలను గుర్తించండి. రాయండి.







- అప్పు చేసి పప్పుకూడు.
- ఒకే దెబ్బకు రెండు పిట్టలు.
- కుక్క కాటుకు చెప్పు దెబ్బ.
- కొత్త బిచ్చగాడు పొద్దెరగడు.



## రాయండి

(అ) కింది అక్షరాలకు ఒత్తులు రాయండి.

| క | గ | త | ప | ర | చ | య | ద | ల | ట | మ | బ | న | జ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్క | | | | | | | | | | | | | |
| క్క | | | | | | | | | | | | | |

పై ఒత్తులు ఉండే రెండక్షరాల పదాలు రాయండి.

ఉదా : కుక్క ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

© SCERT not to be republished

(ఆ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులుగా పదాలు ఉంచి వాక్యాలను చదవండి, రాయండి.

1.  కుండలు చేస్తాడు. ________________

2. కొలనులో  లు ఉన్నాయి. ________________

3. పోకిరి బావకు బారెడు  ________________

4.  మెడలో ఇత్తడి  ________________

(ఇ) కింది జంట పదాలను చదవండి. వాటితో వాక్యాలు రాయండి.

ఉదా: మెల్లమెల్లగా ...... నేను మెల్లమెల్లగా నడిచాను.

1. కొత్త కొత్తగా ..............................

2. అప్పుడప్పుడు ..............................

3. ఘల్లుఘల్లున ..............................

4. చెంగు చెంగున ..............................

(ఈ) బడికి సంబంధించిన పదాలు రాయండి. మీ బడిని గురించి 5-6 వాక్యాలు రాయండి.




(ఉ) మీ గురించి పరిచయం చేసుకోండి.

నా పేరు ..............................

మా నాన్న పేరు ..............................

మా అమ్మ పేరు..............................

నేను ..............................తరగతి చదువుతున్నాను.

నాకు ..............................రంగు అంటే ఇష్టం.

నాకు ..............................ఆట అంటే ఇష్టం.

నేను రోజూ ..............................

..............................

..............................

..............................



© SCERT not to be republished